www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -139 బుధవారం 2 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

హైకమాండ్ నుంచి సురేఖకు పిలుపు..! కేసీ వేణుగోపాల్‌తో సురేఖ భేటీ చాన్స్!

రాజకీయ ప్రకంపనలు రేపుతున్నపరిణామాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరోసారి రాజకీయ ఉత్కంఠ తీవ్ర స్థాయికి చేరుకుంది. మంత్రి కొండా సురేఖ కు.. ఢిల్లీ హైకమాండ్ నుంచి పిలుపు రావడం, ఆమె హస్తినకు బయల్దేరడం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపు నేపథ్యంలోనే ఆమె హస్తినకు వెళ్లినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కొండా సురేఖ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం కూడా కొండా సురేఖ ప్రయత్నించినట్లు సమాచారం. **మిగతా 2లో...**



# దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు

స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి


బంగారాన్ని అనవసరంగా కొనకండి

డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి

దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం

ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. **మిగతా 2లో...**



# నేడు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

**పాయకరావుపేట పేట వద్ద రెగ్యులేటర్ ఆన్ చేసి గోదావరి జలాలకు జల హారతి ఇచ్చి స్వాగతం పలకనున్న సీఎం**



**అమరావతి, సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద నదులను దాటుకుంటూ ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలు పారనున్నాయి. తూర్పు కనుమల్ని తొలిచి, క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాలను అధిగమిస్తూ పోలవరం లెఫ్ట్ మెయిన కెనాల్ నిర్మాణ పనులు చేపట్టారు. **మిగతా 2లో...**

# రాజకీయాల్లో మార్పు కోసమే

## నేడు 'జనసేన యువజన విభాగం' ఆవిష్కరణ

నేడు (సెప్టెంబరు 2) పవన్ కల్యాణ్ జన్మదినం

జనసేన యువజన విభాగం ప్రారంభం


పిఠాపురంలో ప్రధాన కార్యక్రమం, రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు

రాజకీయాల్లో మార్పు కోసమే యువజన విభాగం ఏర్పాటు అన్న నాదెండ్ల

సాంకేతిక కారణాలతో పవన్ సందేశం ఉండకపోవచ్చని వెల్లడి

స్థానిక ఎన్నికల్లో యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తామని హామీ

**అమరావతి,సెప్టెంబర్1(ప్రజావినికిడి):**
జనసేన పార్టీ తన రాజకీయ ప్రస్థానంలో కీలక అడుగు వేస్తోంది. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినమైన సెప్టెంబర్ 2న 'జనసేన యువజన విభాగం'ను అధికారికంగా ఆవిష్కరించనుంది. రాజకీయాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా, "దేశమే ఫస్ట్" అనే **మిగతా 2లో...**



# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..

హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు

భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు

గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు

హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి



**హైదరాబాద్ సెప్టెంబర్1(ప్రజావినికిడి):**
సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. **మిగతా 2లో...**

# హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట

సింగిల్ జడ్జి తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్

రంగనాథ్‌ను తప్పించాలంటూ ఇచ్చిన తీర్పు నిలిపివేత




# ఎపిలో సర్ గడువు పొడిగింపు

సెప్టెంబర్ 10వ తేదీ వరకు అవకాశం



**అమరావతి,సెప్టెంబర్1(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చేసిన అభ్యర్థన మేరకు ఎస్‌ఐఆర్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాపై ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు సెప్టెంబర్ 10వ తేదీ వరకు అవకాశం కల్పించింది. **మిగతా 2లో...**

# గణేష్ ఉత్సవాలు సజావుగా నిర్వహించాలి



**హైదరాబాద్ సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
రాష్ట్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పనిచేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన **మిగతా 2లో...**

# నేడు ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

**మొదటిపేజీ తరువాయి**

పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టుల నిర్మాణం జరిగింది. కొన్ని చోట్ల నదీ ప్రవాహానికి ఎగువన..ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం చేపట్టారు.ఏలేరు నది బెడ్ లెవల్ కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణం చేపట్టిన కూటమి ప్రభుత్వం, పంపా నది ఎగువ నుంచి అక్విడక్ట్ నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు మార్గంను సుగమం చేసారు ఇంజనీర్లు.
పంపా నదిపై అక్విడెక్ట్ నిర్మాణానికి 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదుల వేసి అక్విడెక్ట్ నిర్మాణం చేపట్టారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడక్టు నిర్మాణంతోపాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తాళ్లపాలెం భూ వివాదాన్ని పరిష్కరించి మొత్తంగా 472 కుటుంబాలకు పునరావాసం జరిగింది.
ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరనుంది.

# ఏపిలో సర్ గడువు పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి**

ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా ఈ గడువులోగా ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని అధికారులు తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించేందుకు అక్టోబర్ 5వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఎస్ఐఆర్ పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ఓటర్ల జాబితా సవరణ పక్రియకు సంబంధించి ఈ తేదీలు మారాయి. సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను వెంటనే రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే షెడ్యూల్‌లో చేసిన మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించింది.ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. పేరులో తప్పులు, చిరునామా మార్పులు లేదా ఇతర వివరాల్లో సమస్యలు ఉంటే నిర్ణీత గడువులోగా ÷-లకెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించి సవరించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# రాజకీయాల్లో మార్పు కోసమే

**మొదటిపేజీ తరువాయి**

నినాదంతో ఈ విభాగం పనిచేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో బుధవారం జరగనున్న ప్రధాన కార్యక్రమ ఏర్పాట్లను ఆయన నేడు పరిశీలించి, మీడియాతో మాట్లాడారు.
పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని పార్టీ శ్రేణులకు ఇదొక పండుగ రోజు అని మనోహర్ అభివర్ణించారు. పిఠాపురం వేదికగా యువజన విభాగానికి సంబంధించిన ప్రత్యేక లోగో, గీతం, ఆడియో విజువల్‌ను ఆవిష్కరిస్తామని వెల్లడించారు. ఈ ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ యువజన విభాగం ఆవిష్కరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. పోలీసుల అనుమతితో బైక్ ర్యాలీలు చేపడతారని, పిఠాపురంలో జరిగే కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల్లో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారని వివరించారు.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక సందేశం ఇస్తారని భావించినప్పటికీ, అది సాధ్యపడకపోవచ్చని మనోహర్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం పవన్ కల్యాణ్ గారు కేరళలో చికిత్స పొందుతున్నారు. అక్కడి సాంకేతిక సమస్యల కారణంగా రేపటి కార్యక్రమంలో ఆయన సందేశం ఉండకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు, మహిళలకు జనసేన ప్రాధాన్యం ఇస్తుందని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ ఆశయ సాధనలో యువత ముందుండి, పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ కీలక భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు.
ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు

**మొదటిపేజీ తరువాయి**

దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది.
మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

**మొదటిపేజీ తరువాయి**

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి.
వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి.
ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్‌లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

# ఢిల్లీకి చేరిన కొండా పంచాయితీ

**మొదటిపేజీ తరువాయి**

దీంతో కొండా సురేఖ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే చర్చ జోరందుకుంది. గత కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితలకు సంబంధించిన వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తం కావడంతో పాటు.. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని.. అవి ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలు అంటూ.. మంత్రి కొండా సురేఖ.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి తన వివరణ అందించారు. ఆ తర్వాత కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారానికి సంబంధించి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను టీపీసీసీ అధిష్ఠానానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య ప్రస్తుతం కొండా సురేఖ ఢిల్లీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకమాండ్ పెద్దలతో జరిగే సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలు, కుమార్తె వ్యాఖ్యల వ్యవహారం, పార్టీ అంతర్గత పరిణామాలపై కొండా సురేఖ వివరణ ఇచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే ఆమెపై ఎలాంటి చర్య తీసుకుంటారనే అంశంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.కొండా సురేఖ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ వర్గాల్లో ప్రధానంగా రెండు రకాల చర్చలు వినిపిస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం ఆమెకు కేవలం వివరణ కోరడంతో వ్యవహారాన్ని ముగిస్తుందా లేకపోతే.. పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన అంశంగా పరిగణించి ఏదైనా చర్య తీసుకుంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ హైకమాండ్ నుంచి కఠిన నిర్ణయం వచ్చే పరిస్థితి ఉంటే మంత్రి పదవికి సురేఖ రాజీనామా చేసే అవకాశముందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లిన కొద్దిసేపటికే మంత్రి కొండా సురేఖ కూడా హస్తినకు చేరుకోవడంతో కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాల భర్తీ అంశం కూడా ఈ ఢిల్లీ పర్యటనలతో మరోసారి తెరపైకి వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో పార్టీ పెద్దలను కలుస్తుండటంతో కేబినెట్ విస్తరణపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కొత్త మంత్రుల ఎంపిక, ఖాళీ స్థానాల భర్తీ, పార్టీకి సంబంధించిన ఇతర అంశాలపై హైకమాండ్‌తో చర్చలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో ఊరట

**సింగిల్ జడ్జి తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్**

**రంగనాథ్‌ను తప్పించాలంటూ ఇచ్చిన తీర్పు నిలిపివేత**

**హైదరాబాద్ సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో జీఎల్ ఆర్ 243లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూముల పరిరక్షణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఈ కేసు విచారణలో భాగంగా హైడ్రా కమిషనర్ ను తప్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై హైడ్రా కమిషనర్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసిన విషయం విదితమే. ఈ కేసు మంగళవారం విచారణకు వచ్చింది. హైడ్రా కమిషనర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ రాజీవ్ శక్దర్ సుదీర్ఘ వాదనలు వినిపించారు. అనంతరం డివిజన్ బెంచ్ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను నవంబరు 3కు వాయిదా వేసింది.
కేసు పూర్వాపరాలు..
సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని జీఎల్ ఆర్ 243లో 119 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బీ-2 భూములుగా పేర్కొన్న వీటిని ఆస్పత్రులు, పాఠశాలలు.. ఇలా రాష్ట్ర ప్రభుత్వ అవసరాల నిమిత్తం సికింద్రాబాద్ కంటోన్మెంట్ కేటాయించింది. వీటి హక్కుదారుగా రాష్ట్ర ప్రభుత్వం ఉండటమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకుంటుంది. జులై 18న తిరుమలగిరి అల్వాల్ ప్రాంతంలోని ఈ 119 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఇది ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు కూడా ధ్రువీకరించారు. ఇందుకు సంబంధించిన కో ఆర్డినేట్స్, గూగుల్ ఎర్త్‌మీద క్లియర్‌గా మార్కు చేస్తూ కేఎంఎల్ ఫైల్ ఇచ్చారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన హైకోర్టు

**తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు**

**సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం**

**ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యంపై కీలక వాదనలు**

**పథకాల అమలుకు తొలగిన అడ్డంకులు**

**హైదరాబాద్ సెప్టెంబర్1(ప్రజావినికిడి):**
తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు.
సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నాయని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగనుంది.

# నల్గొండ ఘటనపై రగులుతున్న రాజకీయం...

## టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

**నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న దాడి**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బయల్దేరిన రాంచందర్ రావు**

**హైదరాబాద్ సెప్టెంబర్1(ప్రజావినికిడి):**
నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న జరిగిన దాడితో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరాయి. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈరోజు నల్గొండ బయల్దేరిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు తార్నాకలోని ఆయన నివాసం వద్ద అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల ఆంక్షలను ధిక్కరించి ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనంలోకి తరలించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తూ... ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి వెళుతుంటే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1000 రోజుల పాలనలో ప్రజలను తీవ్రంగా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి అతి సమీపంలో ఉందని జోస్యం చెప్పారు.ఈ ఘటనతో అటు నల్గొండలోనూ, ఇటు రాజధాని హైదరాబాద్‌లోనూ ఇరు పార్టీల మధ్య ప్రతిఘటనలు తీవ్రరూపం దాల్చాయి. నల్గొండలోని వర్షిత్ రెడ్డి ఇల్లు, కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీజేపీ కౌంటర్ ఎటాక్‌కు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు తీవ్రంగా శ్రమించి అడ్డుకున్నారు. నిరసనలు, అరెస్టులతో రెండు పార్టీల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం కొనసాగుతోంది.

# గణేష్ ఉత్సవాలు సజావుగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, మండపాల నిర్వాహకులు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళ వారం ఉన్నతస్థాయి సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహిం చాలని, మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిం చాలని సూచిం చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్టు స్పష్టం చేశారు.

**పటిష్ట భద్రత ట్రాఫిక్ నియంత్రణ**

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్స్, యాంటీ-థెఫ్ట్ బృందాలతో నిరంతర నిఘా ఉంచాలని, శాంతిభద్రతలు, మత సామరస్యాన్ని కాపాడాలని మంత్రి చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ వాలంటీర్లను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులు 24 గంటలపాటు పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రోడ్డు మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, ఫాగింగ్, బయో టాయిలెట్లు, బేబీ పాండ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. కీలక ప్రాంతాల్లో 24 గంటల వైద్య శిబిరాలు, అంబులెన్సులు, డాక్టర్లు, మందులతో కూడిన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో శిక్షణ పొందిన గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, టూరిజం శాఖ లైఫ్‌బోట్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

**ఫిట్‌నెస్ ఉన్న బస్సులనే వినియోగించాలి**

ఆర్టీసీ ఆధ్వర్యంలో దాదాపు 700 ప్రత్యేక బస్సులను నడపాలని, ఫిట్‌నెస్ ఉన్న బస్సులనే వినియోగించాలని మంత్రి ఆదేశించారు. మెట్రో రైలు సర్వీసుల వేళలను పొడిగించడంతో పాటు, రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచాలని చెప్పారు. హైదరాబాద్‌లో 47 ఏండ్లుగా కొనసాగుతున్న ఉత్సవాల సంప్రదా యాన్ని కాపాడుతూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా లోపాలు తలెత్తకుండా చూడాల న్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, రఘువీర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, ఏడీజీపీ మహేష్ భగవత్, పోలీస్ కమిషనర్లు సజ్జనార్, రమేష్, సుమతి, జాయింట్ సీపీ జోయెల్ డేవిస్, హెచ్ఎండీఏ కమిషనర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కమిషనర్ సంగీత సత్యనా రాయణ, టూరిజం ఎండీ గౌతమి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేష్ పాటిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జాయింట్ ఎండీ మయాంక్ మిట్టల్, సాంస్కృతిక శాఖ సంచాల కులు నరసింహారెడ్డి, ఐఅండ్‌పీఆర్ అదనపు సంచా లకులు డీఎస్ జగన్, ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, రవాణాశాఖ హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వెంకటరమణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి, కార్యదర్శి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 2 సెప్టెంబర్ 2026

## నాగోల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు..



**నాగోల్,(ప్రజావినికిడి):సెప్టెంబర్ 01,**
ఎల్బీనగర్ నియోజకవర్గం, నాగోల్ డివిజన్, నాగోల్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు శ్రీధర్ గౌడ్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవార్ల ఫలహారం బండి ఊరేగింపు విద్యుత్ కాంతులతో పోతరాజుల ఆటవిన్యాసాలతో డప్పు దరువులతో మహిళల నాట్య విన్యాసాలతో అమ్మవార్ల అష్టదిక్పాలకుల వేష ధారణలో గ్రామ ప్రజల ఆటలతో ఊరంతా ఐక్యమత్యంతో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వారు తెలిపారు.అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరికీఅమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించడం జరిగింది.అమ్మవారి ఆశీస్సులతో నాగోల్ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవ చైతన్య యువజన సంఘం మాజీ అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్ కుమార్ గౌడ్,బద్దం స్వతంత్ర గౌడ్,బొడ్డుపల్లి రాజు,రావుల సాయి కుమార్ గౌడ్,డప్పు వినోద్ కుమార్,బద్దం శివ గౌడ్,నల రాజు గుప్త, బద్దం భరత్ గౌడ్, బద్దం చరణ్ తేజ్ గౌడ్,గట్టు శ్రీకాంత్, ఇందిరాల మణికంఠ గౌడ్, పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవికి రాజీనామా అనంత నరసింహ మాదిగ



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
మాదిగ రాజకీయ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా అనంత నరసింహ మాదిగ

## డీసీపీ అనురాధనాగోల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ..

### ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి..



**నాగోల్,(ప్రజావినికిడి):**డీసీపీ ఎల్బీనగర్ శ్రీమతి బి. అనూరాధ, ఐపీఎస్ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు,కేసుల నిర్వహణ,వివిధ విభాగాల పనితీరు,ప్రజా సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సమస్యలు,విధి నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు.
సిబ్బంది సంక్షేమం, క్రమశిక్షణ, సమర్థవంతమైన విధి నిర్వహణతో పాటు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించేలా అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, మార్గనిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనలో నెరవేర్చని హామీలు



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):** కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనలో నెరవేర్చని హామీలు, ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీల అమలుపై రేపటి నుంచి నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు కార్యకర్తలతో ఎస్ఆర్ జీ ఫంక్షన్ హాల్ లో విస్తృత స్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబర్పేట్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,ఓం ప్రకాష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజున ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్ అలాగే లెక్చరర్స్ కాలనీల నూతన కమిటీలను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ కో-ఇన్‌చార్జి క్యాదాస్ సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ఎల్బీనగర్ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్, ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ హాజరై ఉద్యమ ఆవశ్యకత, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నాయకుల బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై కార్యకర్తలకు వివరించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సందేశాన్ని కార్యకర్తలకు తెలియజేశారు. లెక్చరర్స్ కాలనీ నూతన అధ్యక్షులుగా కొంగరి నవీన్, అధికార ప్రతినిధిగా పరందా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా బాటిలా సతీష్,ఉపాధ్యక్షులుగా పరందా చందు,కోశాధికారిగా కొమ్ము శివ,
హయత్ నగర్ డివిజన్ నూతన అధ్యక్షులుగా బట్టీల కుమార్, అధికార ప్రతినిధిగా కొంగళి జానకి రామ్, ప్రధాన కార్యదర్శిగా పిడిగాలా అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులుగా తోట్ల శ్రీనివాస్, కోశాధికారిగా అంజన్ కుమార్, కార్యదర్శిగా దుబ్బాక సతీష్ ఎన్నికయ్యారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్లపై ఫుడ్ ట్రక్కుల దందా..

- రాత్రయితే చాలు రోడ్లే వ్యాపార అడ్డాలు..
- మెయిన్ రోడ్లపై ప్రయాణం వాహనదారులకు నరకయాతన..
- మెట్టుగూడ,ఉప్పల్ మార్గంలో ఇష్టారాజ్య పార్కింగ్..
- ఒక్కో వాహనం నుంచి రూ.10 వేల వరకు వసూళ్లంటూ గుసగుసలు..
- ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆగ్రహం..
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏదీ.?




**హైదరాబాద్ (ప్రజావినికిడి):** హైదరాబాద్ నగరంలో రాత్రి వేళ రోడ్లపై ఫుడ్ ట్రక్కుల దందా జోరందుకుంటోంది.ప్రధాన రహదారులు, కూడళ్లను వ్యాపార కేంద్రాలుగా మార్చేస్తూ ఫుడ్ ట్రక్కులు ఇష్టారాజ్యంగా నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా మెట్టుగూడ నుంచి ఉప్పల్ చౌరస్తా వరకు రాత్రి సమయాల్లో ఫుడ్ ట్రక్కుల వద్ద అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని, ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.
రోడ్డుపైనే వాహనాలను నిలిపి ఆహార విక్రయాలు నిర్వహిస్తుండటంతో ఒకవైపు ట్రాఫిక్ నెమ్మదిస్తుండగామరోవైపు ఫుడ్ ట్రక్కుల వద్దకు వచ్చే వాహనాలతో పరిస్థితి మరింత గందరగోళంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన వ్యాపారాలు సాగుతున్నా ట్రాఫిక్ పోలీసులు అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

### రూ.10 వేల వరకు వసూళ్లంటూ గుసగుసలు

ఫుడ్ ట్రక్కులకు ప్రధాన రహదారుల వెంట వ్యాపారానికి అనుమతి ఎలా లభిస్తోంది.? వాటి పార్కింగ్‌కు ఎవరు అనుమతిస్తున్నారు.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఒకవేళ అనుమతులు లేకుంటే అక్రమంగా నిర్వహిస్తే ఎందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఒక్కో వాహనం నుంచి నెలకు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ ఈ ఆరోపణల పై అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.ఈ ఆరోపణలపై హైదరాబాద్ కమిషనర్ ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని వాహనాదారులు కోరుతున్నారు.



మెట్టుగూడ చౌరస్తాలో రహదారిపై ఫుడ్ ట్రక్

### ఉచిత టిఫిన్లా.. నెల మామూళ్లా.?

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ రోడ్లపై ఫుడ్ ట్రక్కులు జోరుగా నడుస్తున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు నెల మామూలుతో పాటు ఉచిత టిఫిన్లు అందుతున్నాయా.?'అంటూ కొందరు వాహనదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల నుండి ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై అనేక ఆరోపణలు వస్తుండడంతో పోలీసు శాఖ దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### ఉన్నత అధికారుల ఆదేశాలు బుట్టదాఖలేనా.?

ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు సరిగ్గా కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడిషనల్ ట్రాఫిక్ సీపీ ఆదేశాలు కూడా క్షేత్రస్థాయిలో పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపై జోరుగా వ్యాపారాలు సాగుతున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ అసలు లేకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్ల ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఫుడ్ ట్రక్కుల నిర్వహణకు అనుమతులు, పార్కింగ్ స్థలాలు,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ కమిషనర్ సమగ్ర తనిఖీలు చేపట్టి, ముఖ్యంగా రాత్రి సమయాలలో విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బంది అధికారులపై తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## గిరిజన బిడ్డ శిరీష దారుణ హత్యకు గురికావడం సమాజాన్ని కలచివేసిన సంఘటన

### నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలి

### -ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ,
హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ ఆసుపత్రిలో దారుణంగా అత్యాచారం మరియు హత్యకు గురైన 21 ఏళ్ల ఆదివాసీ యువతి వి.కె. శిరీష మృతి పట్ల ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తోంది.ఉన్నత చదువులు చదువుకుంటూ,కుటుంబానికి ఆసరాగా నిలవాలని నగరానికి వచ్చిన ఒక గిరిజన బిడ్డకు ఇలాంటి ఘోరం జరగడం అత్యంత దుర్మార్గం.ఈ కేసులో పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించినప్పటికీఈ విచారణలో పూర్తి పారదర్శకత ఉండాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై, అలాగే ఈ ఘాతుకంలో మరెవరి ప్రమేయం అయినా ఉందా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలి.
**డిమాండ్లు.. :**శిరీష హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తక్షణ,పారదర్శక విచారణ జరిపించి నిందితులకు కఠిన శిక్ష విధించాలి.ఉద్యోగినికి రక్షణ కల్పించడంలో విఫలమైన సదరు ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్‌గ్రేషియా మరియు పూర్తి అండగా నిలవాలి.నగరాలకు వచ్చే శ్రామిక మహిళలు,నర్సులు మరియు విద్యార్థినుల భద్రతకు కార్యాలయాల్లో ప్రత్యేక రక్షణ చట్టాలు అమలు చేయాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్,చరణ్, వంశీ,రామ్ చరణ్,విష్ణు వర్ధన్, నబి,విద్యార్థి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యను శక్తి శాఖలో విలీనం చేయద్దు..

## ఎస్ బి టి ఈ టి ని యధావిధిగా కొనసాగించాలి.. -రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్..




**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారు. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీలో వచ్చిన అవకాశాన్ని ఎట్టిపరిస్థితుల్లో వదులుకోను అని స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు జగన్,జనార్దన్ ఆధ్వర్యంలో జీవో 97ను రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, యాదవ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విద్యార్థి నేతలు ఆజాద్,మందాల భాస్కర్,సుధీర్, శ్రవణ్ పాలిటెక్నిక్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్ వ్యవస్థలోనే విద్య,నైపుణ్యం రెండు ఉన్నాయని కోదండరాం అన్నారు.జీవో 97పై




విద్యార్థులు, నేతలు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.శక్తి స్కీంపై పట్టింపులకు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానిదే పరువు పోతుందని ఎంపీ ఆర్.కృష్ణయ్య సూచించారు. స్కిల్ లేనివాళ్లకి నైపుణ్యం నేర్పించాలని, డిప్లొమా విద్యార్థులకు ముందునుంచే స్కిల్ ఉందన్నారు. ఇందుకు సాక్ష్యం వారు ఏటా పొందుతున్న క్యాంపస్ ఉద్యోగాలే అని తెలిపారు.జీవో 97పై వెనక్కి తగ్గితే ప్రభుత్వానికే మంచి పేరు వస్తుందని వెల్లడించారు. ఒకవేళ మొండిగా వ్యవహరిస్తే పూర్తి స్థాయిలో ఉద్యమం చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. విద్యాశాఖలో ఉన్న ఎస్ బి టి ఈ టి ను కార్మిక శాఖలోకి కలపడం సరికాదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు.తాము స్కిల్ యూనివర్సిటీకి వ్యతిరేకం కాదన్న ఆయన నైపుణ్య అభివృద్ధికి సాంకేతిక విద్యకి తేడా ఉంటదని గుర్తు చేశారు. ఎంత గొప్ప చరిత్ర,ట్రాక్ రికార్డు కలిగిన పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నాశనం చేసేందుకే జీవో 97ను తీసుకువచ్చారని విమర్శించారు. ఇకనైనా కళ్ళు తెరిచి శక్తి స్కీంను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే న్యాయపరంగా కొట్లాడుతామని హెచ్చరించారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు పిర్యాదుతో కదిలిన జాతీయ ఎస్టీ కమిషన్

## 15 రోజుల్లో వివరణ ఇవ్వాలి అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు జిల్లా కలెక్టర్ కు నోటీసులు


**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకో పార్క్ పేరు మీద డంపింగ్ యార్డు కొరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు 86 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఈ సంవత్సరం జూలై 2 వ తేదినాడు జీవో 641 నీ తీసుకురావడం జరిగింది.దీనిని వ్యతిరేకిస్తూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు జరిగి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుఇందులో భాగంగా జేఏసీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీ సర్పంచులు నాయకులు కలసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటావత్ హుస్సేన్ నాయక్ ను కలసి పిర్యాదు చేశారు.ఈ పిర్యాదుపై స్పందించిన ఎస్టీ కమిషన్ ఆగస్టు 31 తేదీతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ కి అలాగే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ ప్రతిని పిర్యాదు దారిదైన జేఏసీ చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్ కు కోడా అందజేశారు..

**నోటీస్ లోని అంశాలు.**

.ఫైల్ నం.: ఎన్ సి ఎస్ టి/డి ఈవి-8758/టీఎస్/1760/2026-ఆర్వో-బి హెచ్ యు వి/ఆర్ యు`IIIతేదీ: 31/08/2026
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్,రంగా రెడ్డి జిల్లా,
ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్,కొంగర కలాన్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం,రంగా రెడ్డి,
తెలంగాణ 501510,(1) సభ్య కార్యదర్శి,
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,
పర్యావరణ భవన్, ఏ-3,సనత్ నగర్ రోడ్,సనత్ నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,
హైదరాబాద్, తెలంగాణ 500018ఎం.రాంబాల్ నాయక్, పొదుగట్టు తండా,ఎక్లాస్ఖాన్ పేట్,కేసంపేట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వారు 22/08/2026 తేదీన సమర్పించిన ఫిర్యాదు/ప్రాతినిధ్య పత్రం గురించి వారి



ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఉత్పత్తి అయ్యే మురుగునీరు మరియు ఇతర కాలుష్య పదార్థాలకు సంబంధించిన విషయం.
ఎం.రాంబాల్ నాయక్ 22/08/2026 తేదీన సమర్పించిన పిటిషన్/ఫిర్యాదు/సమాచారం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు అందింది.దానికి సంబంధించిన పత్రం ఈ నోటీసుకు జతచేయబడిందిఈ విషయంపై విచారణ/దర్యాప్తు చేయాలని కమిషన్ నిర్ణయించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ కింద కమిషన్‌కు కల్పించబడిన అధికారాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోబడింది.అందువల్ల,పై ఆరోపణలు/విషయాలకు సంబంధించి మీరు తీసుకున్న చర్యలు అలాగే సంబంధిత వాస్తవాలు, సమాచారాన్ని ఈ నోటీసు అందిన తేదీ నుండి 15 రోజుల్లోపు సంతకం చేసిన అధికారికి సమర్పించవలసిందిగా కోరుతున్నాము. దీనిని పోస్టు ద్వారా, స్వయంగా హాజరై లేదా ఇతర ఏదైనా సమాచార మార్గం ద్వారా సమర్పించవచ్చు



दूरभाषा / Telephone : 0674-2551616
फैक्स / Fax : 0674-2551818
ई-मेल आई.डि. / e-mail I.D : ro-bbsr@ncst.nic.in

सत्यमेव जयते
भारत सरकार / GOVERNMENT OF INDIA
राष्ट्रीय अनुसूचित जनजाति आयोग
NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES
(क्षेत्रीय कार्यालय - Regional Office)
(अधिकार क्षेत्र : ओडिशा, पश्चिम बंगाल, आन्ध्रप्रदेश, तेलंगाना, तमिलनाडु, पुडुचेरी तथा अण्डमान एवं निकोबार द्वीप समूह)
(Jurisdiction : Odisha, West Bengal, Andhra Pradesh, Telangana, Tamilnadu, Puducherry and Andaman &Nicobar Islands)

एन/1-297, आई.आर.सी. विलेज, भुवनेश्वर-751015
N/1-297, IRC Village, Bhubaneswar-751015

NOTICE

File No. NCST/DEV-8758/TS/1760/2026-RO-BHUV/RU-III Date: 31/08/2026

1. The Collector & District Magistrate,
District- Ranga Reddy,
Integrated District Office Complexes,
Kongara Kalan Village,
Ibrahimpatnam Mandal,
Ranga Reddy, (Telangana)-501510
Email Id: collector_rr@telangana.gov.in
Tel. No: 04023235642

2. The Member Secretary,
Telangana State Pollution Control Board,
Paryavaran Bhavan, A-3,
Sanath Nagar Road,
Sanath Nagar Industrial Estate,
Hyderabad, (Telangana)-500018

**Sub:Representation dated 22.08.2026 received from Shri M. Rambal Naik, Podagutta Thanda Eklashkhan Pet Kesampet Rangareddy District, Telangana regarding the waste water and other pollutants generated from the proposed establishment of a Dumping Yard at their area.**

Whereas a Petition/ complaint/ information has been received by National Commission for Scheduled Tribes from **Shri M. Rambal Naik dated 22/08/2026** as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338A of the Constitution of India. You are hereby requested to submit the facts and information on the action taken on the said allegations/matters to the undersigned **within 15 day(s)** of receipt of this notice either by post or in person or by any other means of communication.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Court conferred upon it under of Article 338A of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

(डॉ.पी.कल्याण रेड्डी/Dr. P. Kalyan Reddy)
निदेशक/Director

Copy to:

Shri M. Rambal Naik,
Podagutta Thanda Eklashkhan Pet Kesampet Rangareddy,
District- Ranga Reddy,
(Telangana)- 509408
Mobile No: 9948822463

*National Commission Scheduled Tribes is a Constitutional Body with powers of a Civil Court under Article 338-A of the Constitution of India*

ముఖ్యమైన హెచ్చరిక:నిర్దేశించిన గడువులోగా కమిషన్‌కు మీ నుండి సమాధానం అందకపోతే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ ప్రకారం కమిషన్‌కు కల్పించబడిన సివిల్ కోర్టు అధికారాలనువినియోగించవచ్చుఅలాగే,మీ హాజరు కోసం సమన్లు జారీ చేసి,మీరు లేదా మీ ప్రతినిధి కమిషన్ ముందు వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించవచ్చు. పి.కళ్యాణ్ రెడ్డిడైరెక్టర్ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, రాంబాల్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదుపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ విచారణ ప్రారంభించిందని తెలియజేసే అధికారిక నోటీసు.కమిషన్ రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిని, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటో 15 రోజుల్లోపు వివరించాలని కోరింది.15 రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే, కమిషన్ సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలను ఉపయోగించి సమన్లు జారీ చేసి వ్యక్తిగతంగా లేదా ప్రతినిధి ద్వారా హాజరు కావాలని ఆదేశించవచ్చు.

# ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 1908 కి డయల్ చేయడం

# కానీ 8712671111 నెంబర్ వాట్సాప్ ద్వారా సమాచారం అందించండి..

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత జీవితంతో పాటు సమాజానికి సహాయపడాలిఅసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
డిగ్రీ వయసులోనే జాగ్రత్తగా ఉంటే జీవితంలో స్థిరపడవచ్చు విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భవాని శంకర్ మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో పాలమూరు విశ్వవిద్యాలయ కార్యక్రమంలో భాగంగా డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి.ఈ అవగాహన కార్యక్రమంలో డ్రగ్స్ ఆధునిక కాలంలోఎలారూపుదిద్దుకున్నాయి అని,డ్రగ్స్ కు ఎలా దూరంగా ఉండాలి అనే విషయాలు విద్యార్థులకు వివరించారు.మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకోమన్నప్పుడు వద్దు అని చెప్పడం నేర్చుకోవాలి మొహమాటం వల్ల ఒకసారి తీసుకుంటే ఏం కాదులే అని ఎంతోమంది విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిసలు అయిపోతున్నారని దానివల్ల ఆర్థిక నష్టం,సామాజిక నష్టం,కుటుంబ నష్టం,విద్యా జీవితం నష్టం,వ్యక్తిగత జీవితం నష్టం జరుగుతాయని ఉదాహరణలతో




వివరించాడు.మత్తు పదార్థాలు ఇటీవల కాలంలో చాక్లెట్ రూపంలో లభించడం చిన్నపిల్లలకు అలాగే మహిళలకు అలవాటు కావడం ఎంతో ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్ రహిత తెలంగాణను తద్వారా భారతదేశాన్ని డ్రగ్ ఫ్రీ గా చేయడం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను తీసుకోవాలని డ్రగ్స్ ఎవరు వాడినా వెంబడే సంబంధిత అధికారులకు సమాచారం చేరవేయాలని కోరారు.కొన్ని రకాల మత్తు పదార్థాలు గంట నుంచి వంద



గంటల వరకు మత్తులో ఉంచుతాయి అని తెలియని వారు ఎవ్వరు ఏమిచ్చినా తీసుకోవద్దని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.
డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ ప్రభుత్వం, (ఈగల్)టీం అత్యంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని కొనియాడారు. డ్రగ్స్ వల్ల ప్రపంచంలో ఎంతోమంది సెలబ్రిటీలు వారి జీవితాన్ని అర్ధాంతరంగా కోల్పోయారని చిత్ర పటం ప్రదర్శన ద్వారా వివరించారు.డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం తన వంతు పూర్తి సహాయం రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తాను అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ భవాని శంకర్ మాట్లాడుతూ, విద్యార్థులు డిగ్రీ స్థాయిలోనే జాగ్రత్తగా ఉంటే అనుకున్న విధంగా జీవితంలో స్థిరపడవచ్చు,అందుకే విద్యాబోధనతో పాటు ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ముందుంటుందని అని చెప్పారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల డైరెక్టర్ కరుణాకర్,ఇతర అధ్యాపకులు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

## బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కలిసిన ఏబీవీపీ సభ్యులు విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ,విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు లావణ్య చంద్ర షేకర్ ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అలాగే డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధు మోహన్,మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, లక్ష్మీనారాయణ, భద్రప్ప,రవి తేజ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం లో చెక్కుల పంపిణీ కార్యక్రమం..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణి కార్యక్రమం అలాగే తుర్క కాషా ముస్లిం సోదరులకు పనిముట్లు పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ,మైనారిటీస్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# దద్దరిల్లిన దిల్‌సుఖ్‌నగర్..!

## ఏబీవీపీ ధర్నా ఉద్రిక్తం...

### విద్యార్థి నాయకులను సరూర్నగర్ ఠాణకు తరలింపు..

### ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల మహా ధర్నా

**దిల్‌సుఖ్‌నగర్,(ప్రజావినికిడి):**
పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శ్యామ్ కిరణ్,మహేష్ మాట్లాడుతూ,ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కు అని,వాటిని సకాలంలో విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు.విద్యార్థుల హక్కులను అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి దిల్‌సుఖ్‌నగర్ జిల్లా కన్వీనర్ విశ్వతేజ,నగర కార్యదర్శి శివ,విద్యార్థి నాయకులు విజయ్,రిషి,ముస్కాన్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్లికట్ట నుండి బొబ్బిలి చెరువు వెళ్లే వాగును..

# మింగేస్తున్న వైనం..!

**సహజ వనరుల పాలిట శాపమైన డాటా సెంటర్ ల నిర్మాణం.. అక్రమంగా వాగులో హై టెన్షన్ పోల్స్ ఏర్పాటు. ప్రమాదంలో వాగు..**

**ఎలికట్ట గ్రామపంచాయతీ సర్వే నంబర్ 54,70లలో డాటా సెంటర్ నిర్మాణం..**

**ఫిర్యాదులు చేసినా నామమాత్రపు చర్యలే.. ఇరిగేషన్ అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం.. -అధికారుల చర్యలు ఎందుకు నిర్లక్ష్యం..**

**దాదాపు 9మీటర్లు ఉండవలసిన వాగును కొన్నిచోట్ల, రెండు,మూడు మీటర్లకు కుదింపు చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ..**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..**





హై టెన్షన్ పుల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న బక్కని

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 54, 70లలో వాగు ఆక్రమణకు గురైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వాగు ప్రవాహ మార్గాన్ని మార్చి,వాగు ఉండాల్సిన ప్రదేశంలో హై టెన్షన్ పోల్ నిర్మించి,వర్షపు నీటిని మళ్లిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రం వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు సహజంగా వెళ్లాల్సిన ప్రదేశంలో అడ్డుగా హై టెన్షన్ పోల్స్,దానికి తోడు రేకులతో నిర్మాణం చేపట్టడంతో ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతోందని వారు చెబుతున్నారు. టోపోసీట్ ప్రకారం వాగు ఉండాల్సిన ప్రాంతంలో హై టెన్షన్ పోల్స్ నిర్మిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై గతంలో గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పటికీ,పనులు మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయని గ్రామ ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు విమర్శిస్తున్నారు.ఫిర్యాదుల సమయంలో సంబంధిత అధికారులు హామీ ఇచ్చినా, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని వారు పేర్కొంటున్నారు.

**ఇరిగేషన్ అధికారి సమీర్ వివరణ..**

ఈ వ్యవహారంపై ఫరూక్‌నగర్ ఇరిగేషన్ ఏఈ సమీర్ మాట్లాడుతూ, సర్వే నంబర్ 54, 70లలో వాగు అనుకొని ఉన్న పట్టాదారు. ఇరిగేషన్ ఎస్సీ(సూపరింటెండింగ్ ఇంజనీర్)అధికారి నుంచి హై టెన్షన్ పోల్స్ నిర్మాణానికి ఎన్ఓసీ (నాన్-ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) దరఖాస్తు చేసుకున్నారని ఎన్ఓసి వచ్చేంతవరకు ఇలాంటి పనులు చేపట్టారు రాదని పలుమార్లు చెప్పే పనులు నిలిపివేసినట్లు ఆయనవివరించారు.

**హై టెన్షన్ పోల్స్ నిర్మాణంపై గ్రామస్తుల ఆగ్రహం..**

అయితే ఇరిగేషన్ ఎస్సీ అధికారి వాగు మధ్యలో హై టెన్షన్ పోల్స్ నిర్మాణానికి ఎన్ఓసీ ఇవ్వాల్సిన అవసరమేముందని గతంలో ఉన్న హై టెన్షన్ పోల్స్ ను యధావిధిగా ఉంచాలని ఆ అనుమతి జారీకి ముందు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారా..? వాగు ప్రవాహం, రైతులు-గ్రామస్తులపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్నారా..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఏఈ సమీర్ అక్కడికి చేరుకొని పరలోక అనుమతి లేదా అని సూచించారు. ఏఈ సమీర్ క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పటికీ చర్యలు తీసుకుపోవడానికి గల కారణం ఏమిటి అని విమర్శించిన గ్రామస్తులు.ఈ సంఘటన దగ్గర ఏఈ సమీర్ ఏమన్నా ఆశిస్తున్నాడా..? అని ప్రశ్నించారు. తను క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఉన్నత అధికారులకు తెలియజేయాల్సింది ఉంటుంది కానీ మరి ఉన్నతాధికారులకు ఎందుకు తెలియజేయలేదు ఉన్నత అధికారులు ఎందుకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాలేదు అని విమర్శించారు.

ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి, టోపోసీట్-రికార్డుల ఆధారంగా గతంలో ఉన్న హై టెన్షన్ పోల్స్ యధావిధిగా ఉంచి వాగును సంరక్షించాలని, వాగుకు అడ్డుగా నిర్మించిన రేకులను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తేజస్విని,ఎలుకట్ట గ్రామ ఉపసర్పంచ్ జి.అభినవ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చెరువును మట్టితో

# పూడ్చుతున్న వైనం..

**కొండాకల్ గ్రామం లోని కొత్త చెరువుకు కాలువల ద్వారా వచ్చే నీటికి అడ్డుగా ఇనుప రేకుల నిర్మించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు..**

**కొత్తచెరువును పరిశీలించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ శివారులో కొత్తచెరువు శిఖం భూమికి అనుకోని ఉన్న బఫర్ జోన్,ల్యాండ్ కన్వెన్షన్ లను అడ్డుపెట్టుకొని చెరువు పరివాహకమంతా మట్టి నింపి చెరువులోకి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా చేశారు.కొత్తచెరువు అనుకోని ఉన్న కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇనుప రేకులను అడ్డుగా పెట్టడంతో చెరువులోకి కాలువల ద్వారా నీళ్ళు రావడమే గగనమైన పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్యే,టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి నీటిపారుదల సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

శిఖంలో ఉన్న భూమి యాజమానులు గతం నుంచి అమల్లో ఉన్న ఏక్ పసల్ అంటే ఒక పంట పండించుకొని చెరువు నిండినప్పుడు వదిలేయాలని కోరారు.పైన ఉన్న పంట పొలాల నుంచి వచ్చే నీటి ప్రవాహం అడ్డుగా మట్టి కుప్పలు వేయడం ద్వారా చెరువు నిండే పరిస్థితి లేదన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తూ,నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సహజనీటి ప్రవాహానికి అడ్డుగా రేకులతో నిర్మాణాలు చేపట్టడం ద్వారా కొత్తచెరువు నిండే పరిస్థితి కనుమరుగు అయిందన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలకు,జవాబు దారితనంగా ఉండాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని,సహజ వనరులను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుభాన్ గౌడ్,రమేష్ స్థానికులు పాల్గొన్నారు



# ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు..

**కొత్త నిబంధనలకు సడుగులు -అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 (ప్రజావినికిడి):**
నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో కీలక మార్పులు రానున్నాయి. పథకాలను ఎలా వర్గీకరించాలి? వాటి వివరాలను ఎలా చూపించాలి? అన్నదానిపై పెన్షన్ నియంత్రణ సంస్థ పీఎఫ్ఆర్‌డీఏ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఆగస్టు 28న జారీ చేసిన సర్క్యులర్‌లో ఈ మార్పులను ప్రకటించింది. 2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇకపై ఎన్‌పీఎస్ పథకాలను ఈక్విటీ పెట్టుబడి ఆధారంగా ఐదు కేటగిరీలుగా విభజిస్తారు. 80-100 శాతం ఈక్విటీ ఉన్న పథకాలు 'కేటగిరీ-ఏ'లో ఉంటాయి. వీటిని అత్యంత అధిక రిస్క్ ఉన్న 'అగ్రెసివ్ గ్రోత్' పథకాలుగా చూపిస్తారు. 60-80 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ-బి'లో ఉంటాయి. వీటిని అధిక రిస్క్ ఉన్న 'హై గ్రోత్' పథకాలుగా పేర్కొంటారు. 35-60 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ-సి'లో ఉంటాయి. ఇవి మధ్యస్థ రిస్క్ ఉన్న 'బ్యాలెన్స్‌డ్ గ్రోత్' పథకాలు. 10-35 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ-డి'లో ఉంటాయి. వీటిని 'కన్జర్వేటివ్'గా పరిగణిస్తారు. 0-10 శాతం ఈక్విటీ ఉన్నవి 'కేటగిరీ-ఈ'లో ఉంటాయి. ఇవి రుణ ఆధారిత పథకాలుగా ఉంటాయి. ఒక పథకం ఈక్విటీ పరిమితి రెండు కేటగిరీల్లోకి వచ్చేలా ఉండకూడదు. దీంతో పెట్టుబడిదారులు తమ రిస్క్ స్థాయికి తగ్గ పథకాన్ని సులభంగా ఎంచుకోవచ్చు. ఎన్‌పీఎస్‌లో చేరే వారికి మరో మార్పు కూడా ఉంది. అక్టోబర్ 1 నుంచి 'పాయింట్ ఆఫ్ ప్రజెన్స్' (పీఓపీ) ద్వారా కొత్తగా ఎన్‌పీఎస్ ఖాతా తెరిచే వారికి ఒక్కో పీఆర్ఏఎన్‌పై రూ.200 వన్‌టైమ్ ఛార్జీ వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా ప్రతి త్రైమాసికానికి రూ.50 చొప్పున యూనిట్లను రద్దు చేసి వసూలు చేస్తారు. పథకాలను ఎంచుకునే ముందు పెట్టుబడిదారులకు మరింత సమాచారం అందేలా పీఎఫ్ఆర్‌డీఏ చర్యలు తీసుకుంది. పథకం పేరు, పెన్షన్ ఫండ్, ప్రారంభ తేదీ, రాబడులు, బెంచ్‌మార్క్, ఛార్జీలు, రిస్క్‌మీటర్, నిర్వహణలో ఉన్న ఆస్తుల వివరాలు ఒకే విధానంలో కనిపించనున్నాయి. అయితే ప్రభుత్వ రంగ ఎన్‌పీఎస్ ఖాతాలకు కొత్త వర్గీకరణ వర్తించదు.

# కెసిఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ముందా?

**కెసిఆర్ అంటే అనుక్షణం భయంతో చస్తున్న రేవంత్ -ఆంధ్రాకు నీరు తరలిస్తున్నా అడ్డుకోసి అసమర్థ సిఎం**

**మీడియా సమావేశంలో మండిపడ్డ జగదీశ్ రెడ్డి -మిర్యాలగూడ సభ నిర్వహించి తీరుతామని వెల్లడి**

**సూర్యాపేట,సెప్టెంబర్1(ప్రజావినికిడి):** రాష్ట్రంలో నీటి సమస్యలు తీవ్రంగా మారుతున్నా ప్రభుత్వ పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతి సొమ్మును లెక్కించే పనిలో ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అంటే అనుక్షణం భయంతోనే రేవంత్ రెడ్డి రోత మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను ఎక్కువగా గుర్తు చేసుకునే వారిలో రేవంత్ రెడ్డిదే ప్రథమ స్థానమని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ము నీకుందా?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్కలు తీయడానికి సిద్ధమా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. కళ్లముందే నీరు కనిపిస్తున్నా ఆ నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తుంటే అడ్డుకోలేని పరిస్థితికి ప్రభుత్వ అసమర్థత, అవినీతే కారణమని ఆరోపించారు. తనకు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన మహబూబ్‌నగర్ జిల్లాకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రాంతంలో మళ్లీ వలసలు పెరగడానికి ప్రభుత్వ విధానాలే కారణమవుతున్నాయని ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా జిల్లా మంత్రులు నోరు మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కళ్ల ముందే నీటి సమస్యలు కనిపిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, పల్లెల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టామని, ప్రస్తుత ప్రభుత్వం కరెంట్, నీరు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వైఫల్యాలపై రేపటి నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట ప్రారంభమవుతుందని జగదీశ్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ల్గ÷తాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై కేటీఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో భారీ రైతు సభ నిర్వహించనున్నట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. ఈ సభకు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా మిర్యాలగూడలో కేటీఆర్ రైతు సభను నిర్వహించి తీరుతామని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.



# మరోమారు సిజెపి ఆందోళన !

**సెప్టెంబర్ 1: (ప్రజావినికిడి):**
కాక్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్ధమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సినంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో



ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధించిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

# పల్లె ప్రగతికి పవన్ పథం...


## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిలో కొత్త ఊపు

**అమరావతి, సెప్టెంబర్ 1: (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి దిశగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలపై చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక పాలనను బలోపేతం చేయడం, గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, ప్రజా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ శాఖల పనితీరును మరింత ప్రజలకు చేరువ చేసే ప్రయత్నం కొనసాగుతోంది.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించడం, స్థానిక సంస్థలకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలు కీలకంగా మారుతున్నాయి. గ్రామాల అభివృద్ధి కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలన్న దృక్పథం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

పల్లె ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా పథకాలు, కార్యక్రమాల అమలుపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ దిశగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రజల్లో ఆశాభావాన్ని పెంచుతున్నాయి.

పల్లె బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అన్న భావనకు అనుగుణంగా గ్రామీణ మౌలిక వసతులు, స్థానిక పాలన, పరిశుభ్రత, ప్రజా సౌకర్యాలపై మరింత దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



### అటవీపర్యావరణ పరిరక్షణలో పవన్ కళ్యాణ్ కీలక చర్యలు

1. 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్'
రాష్ట్రంలోని 1,053 కి.మీ. సముద్రతీరానికి 5 కి.మీ. వెడల్పుతో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి చేసే ప్రణాళిక.
202627లో 8,888 హెక్టార్లలో మొక్కలు నాటే కార్యాచరణ.
తీర జిల్లాలకు సుమారు 70 లక్షల మొక్కలు కేటాయింపు.
సుమారు 5,000 హెక్టార్లలో పామ్ ప్లాంటేషన్లు చేపట్టే లక్ష్యం.

2. మడ అడవుల విస్తరణలో గణనీయమైన పురోగతి
202425లో 740 హెక్టార్లు,
202526లో 1,930 హెక్టార్లు మడ అడవులు పెరిగాయి.
రెండేళ్లలో కలిపి సుమారు 2,670 హెక్టార్ల విస్తరణ నమోదైంది.
దేశంలో మడ అడవుల విస్తరణలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచినట్లు అటవీ శాఖ సమీక్షల్లో వెల్లడైంది.
మరో 305 హెక్టార్ల మడ అడవుల పునరుద్ధరణకు వీ×ూను×-×× కింద చర్యలు చేపట్టాలని ఆదేశాలు.

3. ₹24 కోట్లతో 'అరణ్యారామం'
మంగళగిరి ూ××మీూ సమీపంలో ₹24 కోట్ల అంచనా వ్యయంతో అటవీ పరిశోధన, శిక్షణ, పర్యవేక్షణ కేంద్రం ఏర్పాటు.
అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పరిశోధనలకు ఇది కీలక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళిక.

4. ₹18 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ అభివృద్ధి
రాజమహేంద్రవరం సమీపంలోని AP Forest Academyలో శాశ్వత భవనాల నిర్మాణానికి సుమారు ₹18 కోట్లు.
అటవీ అధికారులకు ఆధునిక శిక్షణ, శాస్త్రీయ అటవీ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం.

5. 'వనంమనం' ద్వారా భారీగా మొక్కలు నాటడం
202526లో 5.58 కోట్ల మొక్కలను 1.79 లక్షల హెక్టార్లలో నాటే లక్ష్యం.
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒకే రోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమం.
2047 నాటికి రాష్ట్ర హరిత కవర్‌ను 50 శాతానికి పెంచే దీర్ఘకాలిక లక్ష్యం.

6. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం
శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు అటవీపోలీస్ ప్రత్యేక బృందాలు, థర్మల్ డ్రోన్లు, సీసీ కెమెరాలు, బారికేడ్లు, విస్తృత గస్తీ వంటి చర్యలకు ప్రాధాన్యం.
సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశాలు.

7. 'ఆపరేషన్ కుంకీ'తో ఏనుగుల సమస్యకు పరిష్కారం
రైతుల పంటలను, ప్రజలను కాపాడటంతో పాటు అడవి ఏనుగులకు హాని కలగకుండా కుంకీ ఏనుగుల సహాయంతో వాటిని తిరిగి అడవుల్లోకి మళ్లించే చర్యలు.
చిత్తూరు జిల్లాలో మూడు శిక్షణ పొందిన కుంకీ ఏనుగులతో తొలి విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించారు.

8. తీర ప్రాంత కాలుష్య నియంత్రణ
ఉప్పాడ ప్రాంతంలో పారిశ్రామిక, తీర ప్రాంత కాలుష్యాన్ని అరికట్టేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక.
తీరానికి సమీపంలోని పరిశ్రమల్లో కాలుష్య ఆడిట్, పారిశ్రామిక వ్యర్థాలపై పర్యవేక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ఆదేశాలు.
మత్స్యకారులు, స్థానిక యువతను కాలుష్య పర్యవేక్షణలో భాగస్వామ్యం చేయడంపై దృష్టి.

# తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

## తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు

## ఇప్పడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్

**వాషింగ్టన్ ,సెప్టెంబర్ 1: (ప్రజావినికిడి):**అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు. 'హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్య అవుతుంది. ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలను పూర్తి చేయాలి' అని ట్రంప్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. దీంతో ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' ఉద్యమాన్ని ముందుకు నడిపించే తదుపరి నేత ఎవరన్న దానిపై రిపబ్లికన్ పార్టీలో చర్చ జోరందుకుంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్లు ఇప్పటికే వినిపిస్తున్నా.. తాజాగా ఆ లిస్ట్‌లో హెగ్సెత్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఐయోవా స్టేట్ ఫెయిర్‌లో రిపబ్లికన్ల తరఫున హెగ్సెత్ ప్రచారం చేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లైంది. అయితే ఈ వార్తలను హెగ్సెత్ ఖండించారు. అవి '100 శాతం అవాస్తవం' అని సోషల్ మీడియాలో పేర్కొన్నారాయన. హెగ్సెత్ గతంలో ఆర్మీ నేషనల్ గార్డ్‌లో పనిచేశారు. అనంతరం ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో టీవీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన రాజకీయ భవితవ్యంపై ట్రంప్ మరింత ఆసక్తికరంగా స్పందించారు. 'ప్రస్తుతం ఆయనకు సైన్యం, సైనికుల సంక్షేమం తప్ప మరేదీ ముఖ్యం కాదు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పలువురు నేతలు ఇప్పటికే అంతర్గతంగా సన్నాహాలు ప్రారంభించి ఉండొచ్చని ట్రంప్ చెప్పారు. ఏది ఏమైనా ట్రంప్ వారసుడిగా అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించనప్పటికీ.. జేడీ వాన్స్, మార్కో రూబియో, హెగ్సెత్ వంటి పేర్లు వినిపిస్తుండటం రిపబ్లికన్ పార్టీలో 2028 పోరుపై ఆసక్తి రేపుతోంది.

# రష్యా సైన్యంలో 51మంది భారతీయులు మృతి

## విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: (ప్రజావినికిడి):**




రష్యా సైన్యంలోని 51 మంది భారతీయులు మరణించారని విదేశాంగ శాఖ సెక్రటరీ విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. మొత్తం 227 మంది రష్యాలో సైన్యంలో చేరగా ఇప్పటివరకూ 139 మంది బయటకు వచ్చేశారని అన్నారు. మిగిలిన వారినీ వెనక్కు తీసుకొచ్చేందుకు రష్యాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిస్థాన్ పర్యటన నేపథ్యంలో సోమవారం మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ సెక్రటరీ ఈ వివరాలను వెల్లడించారు.
ఈ అంశంలో రష్యాతో వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని మిశ్రీ చెప్పారు. మాస్కోలోని భారతీయ ఎంబసీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ భారతీయులను వెనక్కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. భారతీయులు త్వరగా సైన్యం నుంచి డిశ్చార్జ్ అయ్యేలా రష్యా చర్చలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. రష్యా-భారత్ వాణిజ్యం గురించి కూడా మిశ్రీ మాట్లాడారు. గతేడాది భారత్‌లో రష్యన్ దిగుమతిదారుల సమావేశంలో అక్కడి సంస్థలు ఉత్సాహంగా పాల్గొన్నాయని చెప్పారు. భారత్ నుంచి దిగుమతులను పెంచేందుకు ఉత్సుకత ప్రదర్శించాయని చెప్పారు. తదుపరి రష్యాలో జరుగునున్న సమావేశంలో భారతీయ ఎగుమతిదారుల ఫోరం సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సానుకూలంగా స్పందించారని అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఇటీవల కిర్గ్ రిపబ్లిక్ దేశ పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా సమావేశం అయ్యారు. యుద్ధాలకు శాశ్వత ముగింపు
పలికేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

## ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం

## ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:(ప్రజావినికిడి):**



భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికులు ఖర్చు ఇలా అన్ని పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటిమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

----------

# కనకదుర్గమ్మకు బంగారు జడ సమర్పణ

**విజయవాడ,సెప్టెంబర్ 1: (ప్రజావినికిడి):**



ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ప్రత్యేక కానుక సమర్పించారు. సుమారు రూ.11 లక్షల విలువైన బంగారు జడను అమ్మవారికి సమర్పించారు. దాదాపు 130 నుంచి 160 గ్రాముల బంగారంతో సంప్రదాయ శైలిలో రూపొందించిన ఈ ఆభరణంలో లక్ష్మీదేవి, ఇతర దైవిక రూపాలతో పాటు ఆకుపచ్చ రాళు ్ల, ముత్యాలను అలంకరించారు. అమ్మవారి పట్ల తన భక్తిని చాటుతూ ఈ కానుకను సమర్పించినట్లు చెప్పారు.

# తిలక్ వర్మ అజేయ శతకం..



## - విజయం ముంగిట సౌత్ జోన్!

దులీప్ ట్రోఫీ 2026లో భాగంగా నార్త్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్-2లో సౌత్ జోన్ పట్టు బిగించింది. తిలక్ వర్మ(250 బంతుల్లో 9 ఫోర్లతో 116 నాటౌట్) అజేయ శతకంతో సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 117 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. అనంతరం బౌలింగ్‌లోనూ సత్తా చాటడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్ 66 ఓవర్లలో 7 వికెట్లకు 256 పరుగులు చేసింది. సనత్ సంగ్వాన్(148 బంతుల్లో 8 ఫోర్లతో 76), ఆయుష్ డోసెజా(76 బంతుల్లో 5 ఫోర్లతో 52) హాఫ్ సెంచరీలో రాణించారు. క్రీజులో అన్షుల్ కాంబోజ్(29 బ్యాటింగ్) ఉన్నాడు. సౌత్ జోన్ బౌలర్లలో శ్రేయస్ గోపాల్, కావురి సాయితేజ, మహమ్మద్ నిదీష్ రెండేసి వికెట్లు తీయగా.. విద్వత్ కావేరప్ప ఒక వికెట్ పడగొట్టాడు. ప్రస్తుతం నార్త్ జోన్ 139 పరుగుల ఆధిక్యంలో ఉంది. బుధవారం ఈ మ్యాచ్‌కు ఆఖరి రోజు. తొలి సెషన్‌లోనే నార్త్ జోన్ మిగతా మూడు వికెట్లు తీస్తే సౌత్ జోన్ ముందు 200 లోపు లక్ష్యం నమోదవుతుంది. అప్పుడు సౌత్ జోన్ ఆడుతూ పాడుతూ లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు. ఈ మ్యాచ్ డ్రా అయినా టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన సౌత్ జోన్ ఫైనల్ చేరుతుంది. ఇక 285/9 ఓవర్ నైట్‌స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన సౌత్ జోన్ 100.3 ఓవర్లలో 312 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 27 పరుగులు జోడించిన అనంతరం టెయిలండర్ కావురి సాయితేజ(13) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో సౌత్ జోన్ ఇన్నింగ్స్ ముగిసింది. తిలక్ వర్మ అజేయంగా నిలవగా.. శ్రేయస్ గోపాల్(169 బంతుల్లో 11 ఫోర్లతో 87) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. నార్త్ జోన్ బౌలర్లలో గుర్నూర్ బ్రార్ (4/88) నాలుగు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అబిద్ ముస్తాక్‌కు ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ 59.1 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. ఖమ్రాన్ ఇక్బాల్(182 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 76) ఒక్కడే హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. కన్హయ వధవాన్(35) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌత్ జోన్ బౌలర్లలో విద్వత్ కావేరప్ప(4/64) నాలుగు వికెట్లు తీయగా.. నిదీష్(2/36), తనయ్ త్యాగరాజన్(2/31) రెండేసి వికెట్లు పడగొట్టారు. కావురి సాయితేజ, శ్రేయాస్ గోపాల్‌కు చెరో వికెట్ దక్కింది.

# పీసీబీ నిర్ణయాలపై హర్ష భోగ్లే సెటైరికల్ పోస్ట్

ఇంగ్లండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడుతున్న పాకిస్థాన్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటములు ఎదురయ్యాయి. ఇంకా మూడో టెస్ట్ మిగిలి ఉండగానే పీసీబీ జట్టులో పెద్ద ఎత్తున మార్పులు చేసింది. ఆటగాళ్లతో పాటు కోచింగ్ స్టాఫ్ విషయంలోనూ నిర్ణయాలు తీసుకుంది. దీంతో చివరి టెస్టులో పాకిస్థాన్ జట్టు రూపమే మారిపోనుంది. ఇదే సమయంలో ప్రముఖ కామెంటేటర్ హర్ష భోగ్లే ఎక్స్‌లో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అయింది. పాకిస్థాన్ బోర్డు తీసుకున్న నిర్ణయాలను వరుసగా ప్రస్తావిస్తూ ఆయన సెటైర్ వేశారు. ముఖ్యంగా సిరీస్ మొదటి మ్యాచ్ నుంచి మూడో మ్యాచ్‌కు వచ్చేసరికి పరిస్థితి ఎంతగా మారిందో తన పోస్ట్‌లో చెప్పారు. 'పాకిస్థాన్ క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం' అన్నట్టుగా హర్ష తన పోస్ట్ మొదలుపెట్టారు. తొలి టెస్టులో కెప్టెన్‌గా ఉన్న సల్మాన్ ఆఘాను రెండో టెస్టులో పక్కన పెట్టారని, ఇప్పుడు మూడో మ్యాచ్‌కు ముందే స్వదేశానికి పంపించారని రాశారు. సిరీస్ పూర్తికాకముందే హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్ కూడా వెళ్లిపోయారని పేర్కొన్నారు. సీనియర్ వికెట్ కీపర్‌ను కూడా ఇంటికి పంపించారని చెప్పారు. కొత్తగా ఎంపికైన ఆటగాళ్లు ఇంగ్లండ్ వెళ్లేందుకు వీసాల కోసం ఎదురుచూస్తున్నారని, వీసాలు వచ్చినా వెంటనే టెస్ట్ మ్యాచ్‌కు సిద్ధమవడం మరో సమస్య అని రాశారు. చివర్లో ఎప్పటిలాగే మైదానం బయటే ఎక్కువ యాక్షన్ అంటూ పాకిస్థాన్ క్రికెట్‌పై సెటైర్ వేశారు. పీసీబీ మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ప్రస్తుత టెస్ట్ స్క్వాడ్ నుంచి రిలీజ్ చేసింది. మహ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ ఆఘా, అలీ ఉస్మాన్, ఆమిర్ జమాల్, అవైస్ జాఫర్, ఖుర్రం షహ్జాద్ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్ కూడా మూడో టెస్టుకు జట్టుతో కొనసాగడం లేదు. వారి స్థానంలో వైట్ బాల్ టీమ్‌తో పనిచేస్తున్న మైక్ హెస్సన్, ఆష్లే నాఫ్కే టెస్ట్ కోచింగ్ స్టాఫ్‌లో చేరారు. మూడు మ్యాచ్‌ల సిరీస్ మధ్యలోనే ఏడుగురు ఆటగాళ్లతో పాటు ఇద్దరు కోచ్‌ల విషయంలో మార్పులు రావడం పాకిస్థాన్ క్రికెట్‌లో కూడా ఆశ్చర్యపరిచే నిర్ణయం. వెళ్లిపోయిన ఆటగాళ్ల స్థానంలో పాకిస్థాన్ మరో ఏడుగురిని ఎంపిక చేసింది. సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్‌తో పాటు అరాఫత్ మిన్హాస్, మహ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహ్మద్ ఇమ్రాన్ రంధావా, రజావుల్లాను తీసుకుంది. ఇందులో సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్‌కు మాత్రమే టెస్ట్ అనుభవం ఉంది. ఇద్దరూ కలిపి ఇప్పటివరకు పది టెస్టులే ఆడారు. మిగతా ఐదుగురు టెస్ట్ క్రికెట్‌లో ఇంకా అరంగేట్రం చేయలేదు. అంటే మూడో మ్యాచ్‌కు తీసుకొచ్చిన జట్టులో అనుభవం తక్కువగా ఉన్న ఆటగాళ్లే ఎక్కువగా ఉన్నారు. వీరు సమయానికి ఇంగ్లండ్ చేరుకుని జట్టుతో ప్రాక్టీస్ చేయగలరా అన్నది కూడా మ్యాచ్‌కు ముందు తేలాల్సి ఉంది. మహ్మద్ రిజ్వాన్ ఇంగ్లండ్ సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లు ఆడాడు. హెడింగ్లీలో జరిగిన తొలి టెస్టులో 12, 41 పరుగులు చేసిన అతడు లార్డ్స్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో 7, 1 పరుగులకే ఔటయ్యాడు. వికెట్ కీపింగ్‌లో మాత్రం రిజ్వాన్‌కు మంచి కామెంట్స్ వచ్చాయి. ముఖ్యంగా మహ్మద్ అబ్బాస్ బౌలింగ్ చేస్తున్నప్పుడు వికెట్లకు దగ్గరగా నిలబడి చేసిన కీపింగ్ ఆకట్టుకుందని ప్రశంసలు దక్కాయి. కానీ బ్యాటింగ్‌లో నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాలేదు. కొంతకాలంగా అతని బ్యాటింగ్ ఫామ్‌పై విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లోనే మూడో టెస్టుకు ముందు పీసీబీ రిజ్వాన్‌ను స్క్వాడ్ నుంచి రిలీజ్ చేసింది.

# అఫ్ఘాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు ప్రకటన



అఫ్ఘానిస్థాన్ జరిగే మూడు టీ20ల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. గాయాలతో జట్టుకు దూరమైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు పునరాగమనం చేశారు. అయితే ఈ నలుగురు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని బీసీసీఐ పేర్కొంది. ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గితేనే జట్టులో కొనసాగుతారని స్పష్టం చేసింది.సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వగా.. అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. ప్రాక్టీస్‌లో అతని కాలికి గాయం కావడంతోనే ఎంపిక చేయలేదనే వాదన వినిపిస్తోంది. అయితే బీసీసీఐ మాత్రం హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. నితీష్ రెడ్డి రీఎంట్రీ ఇవ్వడంతో సూర్యాన్ష్ షెడ్గే చోటు కోల్పోయాడు. ఆర్‌సీబీ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యాను ఎంపిక చేస్తారని ప్రచారం జరిగినా.. సెలెక్టర్లు ఏ మాత్రం పట్టించుకోలేదు. జస్‌ప్రీత్ బుమ్రా,

హర్షిత్ రాణా రీఎంట్రీతో గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, యష్ ఠాకూర్ వంటి యువ పేసర్లకు అవకాశం లేకుండా పోయింది. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీ వేదికగా ఈ మూడు టీ20ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌కు అఫ్ఘానిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. అఫ్ఘాన్‌లో సరైన క్రికెట్ మైదానాలు లేకపోవడంతో ఆ జట్టు దుబాయ్, భారత్ వేదికగా తమ ఆతిథ్య మ్యాచ్‌లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.అఫ్ఘాన్‌తో టీ20 సిరీస్ భారత జట్టు:శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్(కీపర్), సంజూ శాంసన్(కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్) శివమ్ దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలి, హర్షిత్ రాణాలి, నితీష్ కుమార్ రెడ్డిలి, వాషింగ్టన్ సుందర్‌లి.

# ఆ నలుగురు వచ్చారు

- జట్టులోకి బుమ్రా, నితీశ్, రానా, సుందర్
- అఫ్ఘాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు ఎంపిక



**ముంబయి :** ఇటీవల గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో జాతీయ జట్టుకు దూరమైన ఆటగాళ్లు స్వదేశంలో జరుగనున్న అఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు తిరిగి జట్టులోకి వచ్చారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా, పేసర్ హర్షిత్ రానా, ఆల్‌రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు నేరుగా జట్టులోకి వచ్చారు. అయితే, ఈ నలుగురు మెన్ బ్లూ తరఫున బరిలోకి దిగేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ లభించాల్సి ఉంటుంది. ఇటీవల జింబాబ్వే పర్యటనకు విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లు సంజు శాంసన్, అర్ష్ దీప్ సింగ్, అక్షర్ పటేల్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి జింబాబ్వే టూర్‌కు దూరమైన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సైతం జట్టులో చోటు సాధించాడు.

రింకు సింగ్, ప్రభుసిమ్రన్ సింగ్, హర్ష్ దూబె, సూర్యాన్ష్ షెడ్జె, అశోక్ శర్మ, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, యశ్ ఠాకూర్‌లు జింబాబ్వే పర్యటనకు వెళ్లినా.. తాజాగా అఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌కు చోటు కోల్పోయారు. భారత్‌తో మూడు టీ20ల సిరీస్‌కు అఫ్ఘనిస్తాన్ ఆతిథ్యం వహిస్తున్నప్పటికీ.. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు న్యూఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల మైదానంలో జరుగుతాయి. భారత్, అఫ్ఘనిస్తాన్ టీ20 సిరీస్ సెప్టెంబర్ 13న ఆరంభం కానుండగా, 15న రెండో టీ20, 17న ఆఖరు మ్యాచ్ జరుగుతాయి. అఫ్ఘాన్‌తో సిరీస్‌కు భారత టీ20 జట్టు శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివం దూబె, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జశ్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా.

# 13 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు ఈస్ట్ జోన్!



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం ముగిసిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన ఈస్ట్ జోన్.. 4 వికెట్ల తేడాతో సెంట్రల్ జోన్‌ను ఓడించింది. టీమిండియా టీనేజ్ సెన్సేషన్, వైభవ్ సూర్యవంశీ(92, 40) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో ముఖేష్ కుమార్(3/56, 4/44) సత్తా చాటాడు. దాంతో ఈస్ట్ జోన్ 13 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో వైభవ్ సూర్యవంశీనే టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలమైన వికెట్‌పై దూకుడైన బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్‌కు విజయాన్ని అందించాడు.ద

రెండు జట్ల మధ్య ప్రధాన వ్యత్యాసం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగే. 159 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఈస్ట్ జోన్.. 39.3 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ(43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40), కెప్టెన్ ఇషన్ కిషన్(41 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్) రాణించారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో హర్ష్ దూబే(4/53) నాలుగు వికెట్లు తీసినా ఫలితం లేకపోయింది. సారాన్ష్ జైన్, యశ్ ఠాకూర్ చెరో వికెట్ పడగొట్టారు. వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించాడు. మహమ్మద్ షమీ విన్నింగ్ షాట్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. అంతకుముందు 45/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన సెంట్రల్ జోన్.. రెండో ఇన్నింగ్స్‌లో 50.2 ఓవర్లలో 158 పరుగులకు కుప్పకూలింది. హర్ష్ దూబే(24) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(4/44) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ(3/56) మూడు వికెట్లు పడగొట్టాడు. అభిజిత్ సర్కార్, అనుకుల్ రాయ్, ఖురైషి తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్.. 80.1 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. రింకూ సింగ్(88 బంతుల్లో 8 ఫోర్లతో 60) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆర్య జుయల్(113 బంతుల్లో 6 ఫోర్లతో 46) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(3/56), అభిజిత్ సర్కార్(3/38) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మహమ్మద్ కౌనైన్ రెండేసి వికెట్లు తీసారు. అనంతరం ఈస్ట్ జోన్ 57 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. వైభవ్ సూర్యవంశీ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92)తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. అభిమన్యు ఈశ్వరన్(69) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. వైభవ్ ఔటైన తర్వాత తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోన్ 158 పరుగులకు ఆలౌటైంది.

# నవీన్, మూసా హ్యాట్రిక్

## - డబ్ల్యూఆర్‌సీ3 రేసులో వరుసగా పోడియం ఫినిష్



**హైదరాబాద్ :** ఎఫ్ఐఏ (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఆటోమొబైల్) వరల్డ్ ర్యాలీ చాంపియన్‌షిప్స్ (డబ్ల్యూఆర్‌సీ)లో హైదరాబాద్ డ్రైవర్ నవీన్ పులిగిల్ల హ్యాట్రిక్ సాధించాడు. వరుసగా మూడోసారి పోడియం ఫినిష్ ప్రదర్శన కనబరిచిన నవీన్.. సీనియర్ డ్రైవర్ మూసా షెరిఫ్‌తో కలిసి జోరు కొనసాగించాడు. మంగళవారం ముగిసిన 11వ రౌండ్ ర్యాలీ డెల్ పరాగ్వేలో నవీన్, మూసా జోడీ మూడో స్తానంలో నిలిచారు. డ్యూరాన్ రేసింగ్ తరఫున బరిలోకి దిగిన నవీన్, మూసా.. 22 కఠిన రెడ్ గ్రావెల్ స్పెషల్ స్టేజ్‌లతో 357.64 కిమీ దూరాన్ని 5 గంటల 10 నిమిషాల 54.9 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచారు. అన్ని విభాగాల్లో 58 కార్లు పోటీపడగా, 44 కార్లు మాత్రమే ర్యాలీని పూర్తి చేశాయి.

## మూడు సినిమాలతో
# మమిత బైజు హ్యాట్రిక్

'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బె÷-లతెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.




# నవంబర్ 27న మైసా విడుదల
## రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.




# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్
## లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్ లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.






# కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.



# మారెమ్మ ట్రైలర్ విడుదల

మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు.అయితే 'మారెమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు.ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది.

# ఆ చీరకట్టు నా కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' నిర్ణయం: అల్లు అర్జున్

'పుష్ప' చిత్రంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమాలో ఆయన నటన, మేనరిజమ్స్ ఎంతగా ఆకట్టుకున్నాయో, తిరుపతి గంగమ్మ జాతర నేపథ్యంలో వచ్చే సీక్వెన్స్‌లో ఆయన ధరించిన స్త్రీ వేషధారణ కూడా అంతే సంచలనం సృష్టించింది. తాజాగా ప్రతిష్ఠాత్మక 'ఫోర్బ్స్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై స్థానం సంపాదించిన అల్లు అర్జున్, ఈ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆ ఐకానిక్ లుక్ వెనుక ఉన్న శ్రమను, తన ఆలోచనలను పంచుకున్నారు.



ఈ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. "ఒక కమర్షియల్ మాస్ హీరో ఇలాంటి డీ గ్లామరైజ్డ్, మహిళా తరహా గెటప్‌లో కనిపించడానికి సాధారణంగా ఇష్టపడరు. కానీ, ఒక నటుడిగా నా కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం చూపించాలనుకున్నాను. నా మొత్తం కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' (ధైర్యంతో కూడిన) నిర్ణయం ఏదైనా ఉందంటే అది 'పుష్ప'లో చీరకట్టుకుని, స్త్రీ వేషధారణ వేయడమే" అని స్పష్టం చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613